**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది: 20 జూలై, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** **సాక్షర భారత్ (వయోజన విద్యా శాఖ)లో పని చేసిన 21 వేల మందికి తిరిగి ఉద్యోగ అవకాశం ఇవ్వాలని, మోడల్ స్కూలు గెస్ట్ అధ్యాపకులు, బాలికల హాస్టల్ వార్డెన్‌లను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ...**

**ఆర్యా,**

**(1)** రాష్ట్రంలో నిరక్షరాస్యత నిర్మూలన కోసం 2010లో జి.వో. నెం. 203 ద్వారా 10వ తరగతి విద్యార్హత ఉన్న 21 వేల మందిని గ్రామ సమన్వయ కర్తలుగా ప్రభుత్వం నియమించింది. వీరికి నెలకు రు.2వేలు గౌరవ వేతనం చెల్లించారు. వారికి చెల్లిస్తున్న రు.2,000లు వేతనం కూడా చివరి 9 నెలలు చెల్లించకుండా 2018 జూన్‌లో వారిని తొలగించారు. దీని వలన 21వేల మంది ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. పాదయాత్ర సందర్భంగా వీరందరికీ ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మీరు హామీ ఇచ్చియున్నారు. 9 సంవత్సరాలపాటు సాక్షరభారత్‌లో పనిచేసిన వీరి అనుభవాన్ని పరిగణనలోనికి తీసుకుని వీరందరికీ తగిన ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నాము.

**(2)** రాష్ట్రంలో మోడల్ స్కూళ్ళలో పనిచేస్తున్న 250 మంది గెస్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. మీరు పాదయాత్ర సందర్భంగా వీరిని కాంట్రాక్టు ఉద్యోగులుగా నియమిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు వీరిని కాంట్రాక్టు ఉద్యోగులుగా నియమించలేదు. మీరు జోక్యం చేసుకొని వీరిని కాంట్రాక్టు ఉద్యోగులుగా వెంటనే నియమించాలని కోరుతున్నాము.

**(3)** ఎ.పి. మోడల్ సూళ్ళకు అనుబంధంగా ఉన్న బాలికల హాస్టల్స్‌లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో 163 మంది వార్డెన్లను నియమించారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జి.వో.40 పరిధిలోకి మోడల్ స్కూళ్ళ బాలికల హాస్టళ్ళను చేర్చి ఈ వార్డెన్లను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించేలా, టైమ్ స్కేల్ నిర్ణయించాలని కోరుతున్నాము.

విద్యా శాఖల్లో పని చేస్తున్న వివిధ తరగతుల ఉద్యోగుల పై సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి